విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 3 డిసెంబర్ 2024 పేజీలు : 4 వెల : 2.00

# కోకాకోలా కంపెనీని

## ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



**మన వార్త** సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ. 1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాంగ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.

## గృహజ్యోతి స్కీమ్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్



**మన వార్త** పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజాప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలు ఇస్తున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం పై సోమవారం ఆయన ట్వీట్ చేశారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తున్నదని ఒక్క హైదరాబాద్ నగరంలోనే 10.52 లక్షల కుటుంబాలు గృహ జ్యోతి పథకం కింద ప్రయోజనం పొందుతున్నాయని తెలిపారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. కాగా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే గృహాలకు ఈ పథకం కింద ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తున్న సంగతి తెలిసిందే.

# సీఎం, డిప్యూటీ సీఎం భేటీ


## 2 గంటల పాటు కీలక చర్చలు



**మన వార్త** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. మధ్యాహ్నం ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్ కల్యాణ్..ఆయనతో సుదీర్ఘంగా సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు.. కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం సీజ్ వ్యవహారం.. బియ్యం అక్రమ రవాణా సహా తాజా రాజకీయ పరిణామాలు, రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక.. పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనతో పాటు కాకినాడ పర్యటనపై సమాలోచనలు చేసినట్టుగా తెలుస్తోంది.. సోషల్ మీడియా కేసుల వ్యవహారంతో పాటు నామినేటెడ్ పోస్టుల అంశంపై కూడా ఇద్దరు నేతల మధ్య సుదీర్ఘ సమాలోచనలు జరిగినట్టుగా చెబుతున్నారు.. ఇక, రేపటి కేబినెట్ సమావేశం సహా పలు ప్రధాన అంశాలపై కూడా చర్చ జరిగినట్టుగా చెబుతున్నారు. కాగా, ఈ మధ్యే ఢిల్లీలో పర్యటించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ప్రధాని నరేంద్ర మోడీ సహా పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఇక, ఆ తర్వాత కాకినాడలో పట్టుబడి రేషన్ బియ్యాన్ని ఆయన గ్రౌండ్‌లెవల్‌లోకి వెళ్లి పరిశీలించడం. ఆ తర్వాత డిప్యూటీ సీఎంగా ఉన్న నన్నే అధికారులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై కేంద్రానికి లేఖ రాస్తానని వ్యాఖ్యానించడం సంచలనంగా మారిన విషయం విదితమే. అయితే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య జరిగిన సమావేశంలో ఈ అన్నింటినిపై చర్చ సాగినట్టుగా తెలుస్తోంది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## చినుకు పడితే గృహ విద్యుత్ బంద్




**-ఇబ్బందులో కల్వకుర్తి ప్రజలు...**
**-పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు...**

**కల్వకుర్తి నియోజకవర్గం, డిసెంబర్ 02 (మన వార్తా ప్రతినిధి):** కల్వకుర్తి పట్టణంలో కరెంటు కష్టాలు పట్టించుకోని కరెంటు అధికారులురాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ప్రజలకు వినియోగదారులకు 24 గంటల పాటు గృహ విద్యుత్తు సరఫరా చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాగా అందుకు విరుద్ధంగా కల్వకుర్తి పట్టణంలో గత కొంతకాలంగా గృహ విద్యుత్తు సరఫరా ఎప్పుడు ఉంటుందో? ఎప్పుడు పోతుందో? తెలియని పరిస్థితుల్లో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తేలిక పాటి వర్షానికి చినుకు పడిన, కొంచెం గాలివీచిన కల్వకుర్తి పట్టణంలోని మరి ముఖ్యంగా పార్థసారథి వెనకాల ఇంద్ర నగర్ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఇంద్రానగర్ కాలనితోపాటు మరికొన్ని కాలనీలు చీకటిగా మారిపోతున్నాయి. దీంతో ప్రజలు వినియోగదారులు,రాత్రి పగలు కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉక్కపోతతో దోమల బారితో జాగారం చేస్తున్నట్లు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం మూలంగానే పునరావృతం అవుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్లో విద్యుత్ సరఫరాలో సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అధికారులుపట్టించుకోకపోవడంతోనే పగలు, రాత్రి వేళలో గంటల తరబడి కరెంటు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

## సొంత అక్కని చంపుతాడని అనుకోలేదు..

# మృతురాలు నాగమణి భర్త



**మన వార్త** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో మహిళ కానిస్టేబుల్ నాగమణిని ఆమె తమ్ముడు దారుణంగా నరికి చంపాడు. ఈ ఘటనపై మృతురాలు భర్త శ్రీకాంత్ మాట్లాడుతూ పరమేశ్ తమను చంపుతాడని తెలుసు.. కులంతర వివాహం చేసుకోవడంతోనే అతను నాగమణిపై కక్ష్య పెంచుకున్నాడని పేర్కొన్నాడు. పెళ్ళి చేసుకొని వచ్చిన తరువాత పోలిస్ స్టేషన్ బయటే మమ్మల్ని బెదిరించాడని ఆరోపించాడు. కానీ సొంత అక్క నాగమణినే చంపుతాడని అస్సలు ఊహించలేదని చెప్పుకొచ్చారు. నిన్న ఆదివారం సెలవు కావడంతో ఊరికి వచ్చాం.. అయితే, నాగమణి కంటే 10 నిమిషాల ముందే నేను బయల్దేరాను.. నాతో ఫోన్ లో మాట్లాడుతుండగానే ఆమెను పరమేశ్ కారుతో ఢీ కొట్టాడు.. నన్ను మా తమ్ముడు చంపడానికి వచ్చాడంటూ చెప్పింది అని మృతురాలి భర్త శ్రీకాంత్ వెల్లడించాడు. ఇక, వెంటనే మా అన్నయ్యను వెళ్ళమని చెప్పాను అప్పటికే రక్తపు మడుగులో నాగమణి పడి ఉంది.. ఘటనా స్థలానికి వెళ్ళేలోపే చనిపోయింది అని ఆమె భర్త శ్రీకాంత్ తెలిపాడు. అయితే, కానిస్టేబుల్ నాగమణిని చంపిన పరమేశ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతని కోసం మూడు టీమ్ లు ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు. సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా అతన్ని పట్టుకేనేందుకు గాలిస్తున్నాం.. నాగమణి భర్త ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం.. ఈ హత్యలో పరమేశ్ ఒక్కడే ఉన్నాడా లేక అతనికి ఇంకెవరైనా సహకరించారా అనేది తెలుస్తుంది అని పోలీసులు పేర్కొన్నారు.

## వేపలగడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినసొసైటి చైర్మన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 2(మన వార్త ప్రతినిధి)** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న సుజాతనగర్ మండలం లోని వేపలగడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండె వీరహనుమంతరావు ప్రారంబించటం జరిగినది. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లాడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తూన్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేసారు, తెలంగాణ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి అమలు చేస్తూన్న 6 గ్యారంటిల వలన రాష్టం అనేక రంగాలలో ప్రధమ స్తానంలో ఉందని, ఇప్పటి వరకు మన రెవంత్ రెడ్డి ప్రభుత్వం మహలక్ష్మీ పధకం క్రింద మహీళలకు ఉచిత బసు ప్రయాణం, అలాగే రూ 500/- లకే గ్యాస్ పధకం అమలు జరుగుతుందని, గృహజ్యోతి పధకం క్రింద ప్రతి ఇంటికి ఉచిత కరెంటు ఇస్తూన్నారని, రైతులు కుడా ఉచిత కరెంటు ఇస్తూన్నారని, త్వరలోనే ఇందిరమ ఇళ్లు కూడా మంజూరి అవుతున్నాయని, రైతులకు కూడా రైతు భరోసా పధకం అమలు అలాగే ప్రతి రైతులు ఇన్సూరెన్స్ మరియు పంట పోలాలకు కూడా ఇస్సూరెన్స్ ఉందని, రైతులను రాజును చేయటమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం అని, రైతులకు రాష్ట ప్రజలకు ఇన్ని రకాలుగు మేలు చేస్తూన్న కాంగ్రేస్ ప్రభుత్వనికి రైతుల పక్షాన ధన్యవాదములు తెలియజేసారు, తరువాత రైతు పండుగ సందర్బంగా తెలంగాణ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి చిత్రపటానికి సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు, కాంగ్రేస్ రాష్ట నాయకులు కొనేరు పూర్ణచంద్రరావు సభ్యులు నాగసీతారాములు, కాంగ్రేస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు దేవిప్రసన్న నలుగురు కలిసి పాలాభషేకం చేసారు, కాంగ్రేస్ రాష్ట నాయకులు కోనేరు పూర్ణచంద్రరావు, సభ్యులు నాగాసీతరాములు, ఇరువురు మాట్లాడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, అందుకు గాను ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదములు తెలియజేస్తూ, మన కాంగ్రేస్ ప్రభుత్వం అములు పరుస్తూన్న 6 గ్యారంటీల గురించి ప్రతి రైతుకు, తెలంగాణ లోని ప్రతి పౌరుడుకు తెలిసేలా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు, ప్రభుత్వం రైతులును అన్ని రంగాలలో అభివృద్ధి చెందటానికి సహకారం అందింస్తూందని, రైతులు వ్యవసాయం చేసీ దేశంలోనే మొదటి స్థానం లో తెలంగాణను నిలబెట్టారని కొనియాడినారు, రైతు బాగుంటే దేశం బాగుంటది, రైతులందరు ఈ సొసైటిల ధాన్యం అమ్మి బోనస్ పొందాలని అని అన్నారు.

## పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎంఈఓ




**జహీరాబాద్, డిసెంబర్ 2 (మన వార్తా):** ప్రాథమిక పాఠశాలలో నూతన గ్రంథాలయాన్ని జహీరాబాద్ విద్యాధికారి బస్వరాజ్ ప్రారంభించారు. జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని ఎంఈఓ, మాజీ ఎంపీటీసీ, గ్రామ కార్యదర్శి కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ బస్వరాజ్, మాజీ ఎంపీటీసీ రాములు మాట్లాడుతూ గ్రంథాలయం మనిషి జ్ఞానాన్ని పెంచుతుందని, పుస్తకాల పఠనం ద్వారా విషయ పరిజ్ఞానం పెరుగుతుందని అన్నారు.

## అనుమతి లేదంటూ హాస్టల్ సందర్శన నిరాకరణ



**శంకరపట్నం:-డిసెంబర్ 02(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
హాస్టల్ సందర్శనకు జిల్లా విద్యాధికారి అనుమతి లేకుండా సందర్శించడం వీలు కాదంటూ బీఆర్ఎస్వి నాయకులను కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి అనుమతించని సంఘటన సోమవారం జరిగింది. గురుకులాల సందర్శన పేరిట బిఆర్ఎస్వి నాయకులు చేపట్టిన కేశవపట్నం కేజీబీవీ,మోడల్ స్కూల్ సందర్శనకు ఆవాల హరిబాబు ఆధ్వర్యంలో నాయకులు వచ్చారు. అయితే కేజీబీవీ గేట్ లోకి అనుమతించకుండా గేటు బయటే ఉంచి నాయకులతో స్పెషల్ ఆఫీసర్ మాధవి మాట్లాడారు. జిల్లా విద్యాధికారి అనుమతి ఉంటేనే లోపలికి సందర్శనకు అనుమతిస్తామని తేల్చి చెప్పారు. అనంతరం మోడల్ స్కూల్ కు వెళ్లిన వీరికి ఇలాంటి సమాధానమే ఎదురయింది. దీంతో చేసేదేమీ లేక బీఆర్ఎస్వి నాయకులు సందర్శ చేయకుండానే వెను తిరిగి వెళ్ళిపోయారు.

### ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ ఆధ్వర్యంలో ఘన విజయం సాధించిన విద్యార్థులు



**-హార్షం వ్యక్తం చేసిన ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ కుసుమ..**

**హుజూర్ నగర్ డిసెంబర్ 02 మన వార్త**
బెయిలినేట్ ఒలివ్ విద్యా సంవత్సరం: 2024-25 విద్యా సంవత్సరానికి గాను విజయ విద్యా మందిర్ హై స్కూల్ హుజూర్ నగర్ నందు సెప్టెంబర్ నెలలో ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ ఆధ్వర్యంలో భారతదేశ స్థాయిలో నిర్వహించిన పెయింటింగ్ ఒలింపియాడ్ లో నాలుగవ తరగతి విద్యార్థి బయ్యారపు అభిషేక్ చిత్రీకరించిన చిత్ర పటానికి 36/50 మార్కులతో గోల్డ్ మెడల్ సాధించినాడు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ కుసుమ గోల్డ్ మెడల్ విన్నర్ బయ్యారపు అభిషేక్ ప్రతిభను మెచ్చుకొని అభినందనలు తెలిపి ప్రతిభ అవార్డ్ మరియు ఒలింపియాడ్ సర్టిఫికేట్ అందించారు. మరియు ఆయా తరగతులలో మరి కొంతమంది విద్యార్థులు వారి యొక్క ప్రతిభను ప్రదర్శించారు ఈ సందర్భంగా తల్లి దండ్రులు తమ ప్రతిభని చూసి సంతోషం వెలిబుచ్చారు. తోటి విద్యార్థులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నగేష్, క్రాంతి,శ్రీకాంత్, శ్రీధర్, నాగులు పాషా,ఫరీనా అనుష, రమ, భవాని, సల్మా, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి హుండి ఆదాయం 31,35111



**మహబూబ్ నగర్. డిసెంబర్ 02. మన వార్త ప్రతినిధి :**
మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అమ్మపూర్ గ్రామం వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి వారి హుండీ 3 విడత లెక్కించగా వచ్చిన ఆదాయం రూ 31,35,111 రూపాయలు వచ్చిందని, ఇఓ మదనేశ్వర్ రెడ్డి, పాలక మండలి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపినారు. ఈ లెక్కింపు లో ధర్మకర్తల మండలి సభ్యులు భారతమ్మ ,రాము ,వి గోపాల్,బాదం వెంకటేశ్వర్లు, కమలాకర్ శ్రీధర్ రెడ్డి చక్రవర్ధన్ రెడ్డి, కురుమూర్తి, వెంకటేశ్వర్ రెడ్డి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఆలయ అర్చకులు సిబ్బంది, కురుమూర్తి స్వామి సేవ సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మ స్థైర్యంతో అంగవైకల్యాన్ని ఓడించి



**-వేలాది మంది విద్యార్థులను జ్ఞానవంతులను చేసిన వెంకటయ్య...**

**జహీరాబాద్, డిసెంబర్ 2 (మన వార్తా):** అతడొక వికలాంగుడు, చిన్నతనం లోనే పోలియో సోకి రెండు కళ్ళు చచ్చుబడి పోయాయి. బడికి పోయే విద్యార్థులను చూసి, తను చాదువుకోలేనని బాధపడలేదు. ఎలాగైనా చదువుకోవాలని, తనను ఎవరుకూడా తక్కువగా చూడకూడదని నిర్ణయించుకున్నాడు. నడవడానికి ఏ మాత్రం సౌకర్యం లేకున్నా, మోకాళ్ళ పైనే పాక్కుంటూ పట్టుదలతో బడి బాటపట్టాడు. కాళ్లకు రక్తాలు కరినా చలించలేదు. జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామ నివాసి అయిన వెంకటయ్య అనే రెండు కాళ్ళు చచ్చుబడిన విద్యావంతుడి జీవన మార్గం, అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం. పద్మశాలి కుల సామాజిక వర్గం, నిరుపేద కుటుంబంలో పుట్టిన వెంకటయ్య జహీరాబాద్ పట్టణం బీసీ వసతి గృహంలో చేరారు. పదవ తరగతి పూర్తి చేసి, ట్యూషన్లు చెబుతూ ఇంటర్, డిగ్రీ చదివాడు. పై చదువులు చదివే కోరిక ఉన్నా, స్తోమత లేకపోవడంతో ట్యూషన్లతో కొంత కాలం గడిపాడు. వెంకటయ్య వినయ విధేయతలను గమనించిన స్థానిక శ్రీ మాణిక్ ప్రభు వీధి ప్రముఖులు మందిరంలో కొంత భాగాన్ని కేటాయించి పాఠశాల నడపడానికి ప్రోత్సహించారు. 1984 లో 16 మంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాల దిన దినాభివృద్ధితో ప్రముఖ పాఠశాలగా గుర్తింపు పొందింది. నేడు సుమారుగా 500 మంది విద్యార్థులతో, 30 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ, వికలాంగులకు ఉచిత విద్యను అందిస్తూ, ప్రజల ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా తక్కువ రుసుముతో పాఠశాల కొనసాగుతుంది. పాఠశాల పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులుగా, వైద్యులుగా, ఇంజనీర్లుగా,భారతీయ సంస్కృతి జ్ఞాన పరీక్ష హరిద్వార్ ప్రశంసా పత్రం, రోటరీ క్లబ్, చత్రపతి యువజన సంఘం, ఆర్య సమాజ్, హిందీ ప్రచార సమితి, ఆంధ్రప్రదేశ్ ప్రెస్ క్లబ్ వారిచే అభినందన ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

### మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలోఘనంగా వనసమారాధనకాపు సంఘానికి ఐదు లక్షల

## విరాళంగా ప్రకటించిన బెల్లంకొండ వెంకటేశ్వర్లు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 2 ( మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్మండలంలోకాపు సంఘం ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని వివిఆర్ మామిడి తోటలో ఘనంగా నిర్వహించారు సుజాతనగర్ కాపు అధ్యక్షులు పెద్దమల్ల నరేందర్ (నరి) ఉపాధ్యక్షులు బొడ్డు, కేశవరావు ప్రధాన కార్యదర్శి చింతలపూడి, సాయికుమార్ మున్నూరు కాపు గ్రామ పెద్దలు చింతలపూడి, రాజశేఖర్ కోరుబైన, నాగేశ్వరరావు కొప్పుల, నరసింహారావు గద్దం, రాజశేఖర్ బొడ్డు, బుజ్జి సాదుల, నరసింహారావు పూరేటి, కోటి బైరు, సాంబయ్య లోచిట్టి, నాగార్జున ముక్కెర, మురళి ఆవుల, సత్యం బైరు, వేణు గాయత్రి, వాసు మామిడాల, సాంబ గద్దం, రామారావు గద్దం, రాజేందర్ అలవాల, కార్తీక్ గాజుల, కృష్ణ ఏనుగంటి, నరసింహారావు గరుగుల, కిషోర్ కాపు సోదరులు పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు మాజీ హెల్త్ డైరెక్టర్ గడల, శ్రీనివాసరావు రాష్ట్ర నాయకులు వనమా, రాఘవేంద్రరావు కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి, కృష్ణ కొత్వాల, శీను రంగా, కిరణ్ సిపిఐ జిల్లా నాయకులు దుర్గారాశి, వెంకన్న చైర్ పర్సన్ కాపు, సీతామహాలక్ష్మి కాపు, కృష్ణ, ఆళ్ల, మురళి బీమా, శ్రీధర్ కాపు సంఘం నాయకులు గురజాల, సీతయ్య కొండపల్లి, జనార్ధన్ భాగం, శేషభూషణం కొండపల్లి, నాగేశ్వరరావు బెల్లంకొండ, వెంకటేశ్వర్లు ఎడవెల్లి, సుశీలను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు అందరూ మాట్లాడుతూ కాపులు ఐక్యంగా ఉండి ప్రతి సమస్యపై సంఘటితంగా పోరాడినవసరం ఎంతైనా ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు ఈ సందర్భంగా వన భోజనాలు అనంతరం అత్యధికంగా మహిళా మణులు ఆటపాటలతో కార్యక్రమాన్ని ముగించారు.


## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి నా సంకల్పం ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. డిసెంబర్ 02. (మన వార్త ప్రతినిధి) :**
జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఎమ్మెల్యే కానుకగా ఉచితంగా అందిస్తున్న షూ ను నేడు బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర మరియు బాలికల పాఠశాలలలోని విద్యార్థులకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి షూ ను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాభ్యాసం కొనసాగించాలననే సంకల్పంతో నా సొంత నిధులతో వారికి ప్రోత్సాహంగా షూ ను అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యాభ్యాసం లభిస్తుందని అన్నారు. ఐదు రోజుల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బాలానగర్, మిడ్జిల్ మండలాలకు డిగ్రీ కళాశాలలు మరియు రాజాపూర్ మండలానికి ఇంటర్మీడియట్ కళాశాలని మంజూరు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. అందులో ముఖ్యమంత్రి రాజాపూర్ మండలానికి ఇంటర్మీడియట్ కళాశాలను మంజూరు చేశారని తెలిపారు. కార్యకలాపాల ద్వారా జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం జరిగే పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి 100% ఉత్తీర్ణత సాధించాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు షూతో పాటు స్కూల్ బ్యాగు, వాటర్ బాటిల్ నీ ఇస్తానని తెలిపారు.

## హయత్ నగర్,ఎల్బీనగర్ సర్కిల్లలో అక్రమ నిర్మాణాలపై అధికారుల చర్యలు శూన్యం





- **అనుమతులు జి ప్లస్ టు నిర్మాణం నాలుగు ఐదు అంతస్తులు...**
- **మామూళ్లు అందితే కూల్చరు, అందకపోతే కూల్చుతారనే విమర్శలు...**
- **నిబంధనలను తుంగలో తొక్కుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు...**
- **అక్రమ నిర్మాణాలపై అధికారులకు అంత మమకారం ఎందుకో..?**

**తెలంగాణస్టేట్ ఇంచార్జ్,భాస్కర్ చారి,డిసెంబర్2(మనవార్త)** ఎల్బీనగర్ సర్కిల్ జాంగిర్ నగర్ కాలనీలో భారీ అక్రమ నిర్మాణం ఒక అనుమతి లేని సెల్లార్, అలాగే అనుమతి జి ప్లస్ టు ఉంటే నాలుగు ఐదు అంతస్తులు నిర్మిస్తున్న పట్టించుకోని అధికారులు. అలాగే హయత్ నగర్ సర్కిల్ లోని నాగోల్ లో ఉన్నటువంటి మమతా నగర్ కాలనీ స్ట్రీట్ నెంబర్ త్రీ లో కూడా జి ప్లస్ టు అనుమతి తీసుకుని నాలుగు ఐదు అంతస్తులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణదారుడు. ఈ అక్రమ నిర్మాణాలకు స్వయంగా అధికారులే సహకరిస్తున్నారంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం నుండి లక్షల్లో జీతాలు తీసుకుంటూ,అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్న అధికారులు అంటూ ఆరోపిస్తున్న స్థానిక ప్రజలు. ఇంత పెద్ద అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవడానికి అధికారులు ఎందుకు జంకుతున్నారని ప్రశ్నిస్తున్న స్థానికులు. ఈ అక్రమ నిర్మాణాల వద్ద అధికారులు చాలా గట్టిగానే దండుకున్నారేమో అందుకే ఆ అక్రమ నిర్మాణాలకు అధికారులు సైతం సహకరిస్తున్నారనే అనుమానం కూడా వ్యక్తం అవుతుందంటున్నారు స్థానికులు. టౌన్ ప్లానింగ్ అధికారులకు మామూల్లు అందితే అక్రమ నిర్మాణాలను కూల్చరని, మామూళు అందకపోతే వెంటనే కూల్చుతారని తీవ్ర విమర్శలు ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు ఎన్ని ఇచ్చినా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, ఇకనైనా అధికారులు అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని డిమాండ్ చేస్తున్న స్థానిక ప్రజలు.

## మాలలను రెచ్చగొడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీ నుండి బహిష్కరించాలి




**హుజూర్ నగర్ డిసెంబర్ 2 మనవార్త**
తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు చేవెళ్ల డిక్లరేషన్ లో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఎం జె ఎఫ్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు మాదిగ అన్నారు . సోమవారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీ జె ఏ) ప్రెస్ క్లబ్ లో ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో విలేఖరులతో మాట్లాడుత ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని హామీ తో రాష్ట్రంలోనే అతిపెద్ద కులమైన మాదిగ సామాజిక వర్గం 12 శాతం పార్టీ గెలుపు కొరకు కృషి చేశారని సుప్రీంకోర్టు ధర్మాసనం 6 ం 1 జడ్జీలు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రాష్ట్రాల వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చినా తిరిగి మాల సోదరులు సుప్రీం ధర్మాసనం ముందు రివ్యూ పిటిషన్ వేయగా 7 జడ్జీల ధర్మాసనం ఏకగ్రీవంగా పిటీషన్ ను అనుమతించక కొట్టేసిన విషయం విధితమే ఇక ఈ విషయంలో ఎటువంటి కోర్టుకు వెళ్లే అవకాశాలు లేదు అయినను గత కొన్ని రోజులుగా మాదిగ జాతి ఓట్లతో గెలిచిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్,వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు రాష్ట్రంలో కీలకమైన బాధ్యతల్లో ఉన్న కొంతమంది ముఖ్య నాయకులు తెర వెనక ఉండి రాష్ట్రవ్యాప్తంగా సభలు సమావేశాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు . కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. వీరిపై లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ కి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు . వారి పద్ధతులు మార్చుకోవాలని తల్లి లాంటి పార్టీ నిర్ణయాన్ని శిరసావహించాలని ఇష్టం లేకపోతే పార్టీ నుంచి రాజీనామా చేసి వెళ్లిపోవాలని అదేవిధంగా శాసన సభ్యత్వాలకు కూడా రాజీనామా చేయాలని లేదంటే అధిష్టానం వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ, నియోజకవర్గ నాయకులు నందిగామ నాగేందర్ మాదిగ,కొత్తపల్లి మధుమాదిగ,మఠంపల్లి మండల ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాదిగ పాల్గొన్నారు.

## పేదలకు సాయం చేయడంలోనే నిజమైన సంతోషం ఉంటుంది



**–ఓపెన్ ఐస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను..**

**హుజూర్ నగర్ డిసెంబర్ 2 మన వార్త**

రాష్ట్రంలో చలి తీవ్రత విపరీతంగా పెరిగిన నేపథ్యంలో హుజూర్ నగర్ పట్టణంలో నివాసం ఉంటున్న నిరుపేదలకు రగ్గులను(దుప్పట్లు )ఓపెన్‌బీ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా ఓపెన్ ఐస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను మాట్లాడుతూ రాష్ట్రంలో చలిగాలులు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో హుజూర్ నగర్ లోకల్ లో దాదాపు 30 కుటుంబాలకు ఈరోజు రగ్గులను పంపిణీ చేయడం జరిగిందని, ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ఓపెన్ సొసైటీ సభ్యులందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ, సంతోషం ఎక్కడ దాగి ఉండదని అది నిరుపేదలకు సహాయ సహకారాలు అందించినప్పుడు ఆ నిజమైన సంతోషం కలుగుతుందని ప్రతి ఒక్కరు కూడా తమకు చేతనైన సాయం నిరుపేదలకు ఏదో ఒక రకంగా వారికి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సులువ చంద్రశేఖర్, చింతకాయల రాంబాబు,రామిశెట్టి శ్రీనివాస్, వల్లపు దాస్ కృష్ణ, పిల్లి శివశంకర్ ,కలాం. సంపత్ దగ్గుబాటి రమేష్, పట్టేటి శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం




**గంభీరావుపేట డిసెంబర్ 2 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు అనగా 02-12 -2024 డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.వి.విజయలక్ష్మి అధ్యక్షతన జాతీయ కాలుష్య-నియంత్రణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం రసాయన శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి. వి.వాణి మేడం యొక్క ఆధ్వర్యంలో లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మేడం ప్రసంగిస్తూ వాతావరణ కాలుష్యం ఎలా ఏర్పడుతుంది, కాలుష్య రకాలు కాలుష్యం నివారించడంలో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.కాలుష్యాన్ని నివారించుటలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని పరిసరాలను శుభ్రంగా ఉంచి కాలుష్య రహిత భారతదేశాన్ని నిర్మించాలని,విద్యార్థి విద్యార్థుల చేత కాలుష్య-నివారణ కు సంబంధించిన పోస్టర్లు విద్యార్థులు ప్రదర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ,ఎన్ఎస్ఎస్ పి ఓ పి ధర్మపురి కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రీ శ్రావణ్ కుమార్ ,డాక్టర్ కే.వీ బిక్షమయ్య,,శ్రీనివాస్, మనోహర్, శైలజ, భార్గవి, దీపిక, మహేష్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణా నదిలో అనుమతి లేని వలలతో చేపలు పట్టివేత



**–అందుబాటులో లేని ఫిషరీస్ డిపార్ట్మెంట్..**

**హుజూర్ నగర్ డిసెంబర్ 2 మన వార్త**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండలం బుగ్గ మాధవరం గ్రామం కృష్ణా నదిలో అనుమతి లేని లాగుడు వలలు వైజాగ్ నుంచి చేపల వేట చేసే వాళ్ళని తీసుకువచ్చి చాపలు పడుతున్నారు ఈ వలలు వలన నదిలో ఉన్న అన్ని చేపలు ఒకేసారి వాళ్ళకి చెక్కుతాయి దానిలో వాళ్లకు అవసరమైన చేపలను తీసుకొని మిగతా చేపలను నదిలో విసిరి వేస్తున్నారు వీటి వలన చిన్న చేపలు అన్నీ చనిపోయి ఒడ్డుకు చేరి దుర్వాసన వస్తున్నాయి బుగ్గ మాధవరం గ్రామం నుంచి సుమారు 16 గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు సప్లై అవుతుంది. ఈ చాపలన్నీ కూడా మిషన్ భగీరథ పంపు దగ్గర చేరి దుర్వాసన వస్తున్నాయి గతంలో గ్రామస్తుల అడ్డుకోగా ఇక్కడ ఇంకా వ్యాపారం చేయమని చెప్పారు మళ్లీ ఇప్పుడు చేస్తూ సుమారు పది రోజులుగా చుట్టుపక్కల గ్రామస్తులు దుర్వాసన రావడంతో ఇలాంటి వలలు వాడొద్దని అడ్డుకోవడం జరిగింది గతంలో కూడా ఇక్కడ పట్టవద్దు అని వీళ్ళని ఆపడం జరిగింది. అప్పుడు గ్రామస్తులు మీద తప్పుడు కేసులు పెట్టారు మళ్లీ ఇప్పుడు పెడతామని బెదిరింపులకు గురి చేస్తున్నారని బుగ్గ మాదారం ప్రజలు వాపోతున్నారు.

## వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి



**–డా. తిరునహరి శేషు..**

**హానంకొండ డిసెంబర్ 2(మన వార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** వరంగల్ మహా నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసారు. వరంగల్ నగరానికి మాస్టర్ ప్లాన్ ఆమోదించినందుకు, అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ఆమోదం తెలిపినందుకు, మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ భూసేకరణకు నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. అలాగే గత ప్రభుత్వం వరంగల్ మహానగర అభివృద్ధికి ప్రతి బడ్జెట్ లో 300 కోట్ల రూపాయల ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి నిధులు కేటాయించలేదు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ నగర అభివృద్ధికి బడ్జెట్ లో పదివేల కోట్ల రూపాయలు కేటాయించిన విధంగానే మహబూబ్ నగర్ అభివృద్ధికి 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామనే హామీ ఇచ్చిన విధంగానే వరంగల్ నగర అభివృద్ధికి కూడా 5000 కోట్ల రూపాయల ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయించాలని ప్రజా వేదిక మీకు విజ్ఞప్తి చేస్తుంది. అలాగే నగరంలో పేదల సంక్షేమం కోసం పదివేల అదనపు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని నగరంలో శిల్పారామం ఏర్పాటు చేయాలని ప్రజావేదిక మీకు విజ్ఞప్తి చేస్తుంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు డాక్టర్ రమేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం జరపాలి..



**–బిదళిత బహుజన ఫ్రంట్ డిమాండ్....**

**గజ్వేల్ డిసెంబర్ 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సోమవారం నాడు ప్రతినెల చివరి రోజున జిల్లా,మండల స్థాయి గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవం జరపాలని దళిత బహుజన జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్, జిల్లా ప్రధాన బ్యాగరి వేణు లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారికి వినతి పత్రం ద్వారా అందజేసి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శేఖర్,బ్యాగరి వేణు మాట్లాడుతూ పున్నయ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ప్రతినెల పౌర హక్కుల దినోత్సవం జరపాలని అమల్లోకి వచ్చిందన్నారు, పౌరాకుల దినోత్సవం జరిపే రోజున అధికారులు తాసిల్దార్, పోలీస్ అధికారులు,జిల్లా మండల అధికార నాయకులు పాల్గొనాలని కోరారు,దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో ఇచ్చిన వినతి పత్రానికి సానుకూలంగా స్పందించిన జిల్లా అదన కలెక్టర్ గారు, వెంటనే జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు.

## ఇంటర్ విద్యార్థిని సూసైడ్...గుట్టు చప్పుడు కాకుండా గాంధీ మార్చురికి తరలింపు...



**నిజాంపేట్, డిసెంబర్ 2 (మనవార్త ప్రతినిధి రాజు)**

సీనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థిని సూసైడ్ చేసుకున్న ఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా కడెం విలేజ్ కు చెందిన రఘురామ్ రెడ్డి కూతురు ప్రజ్ఞా రెడ్డి ప్రగతి నగర్ లోని ఎస్ ఎస్ ఆర్ ఇంపల్స్, రెసిడెన్షియల్ కళాశాలలో సీనియర్ ఇంటర్ ఎంపీసీ చదువుతుంది. ఈ రోజు ఉదయం 9:30 సమయంలో హాస్టల్ లోని తన గదిలో ఫ్యాన్ కి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది.కళాశాల యాజమాన్యం విద్యార్థిని మృతిని దాచిపెట్టి గుట్టుచప్పుడు కాకుండా గాంధీ హాస్పిటల్ కు తరలించారు.ప్రైవేటు కళాశాలలో వరుసగా జరుగుతున్న ఈ ఆత్మహత్యల ఘటనలు విద్యార్థులను ఆందోళన కల్గిస్తోంది. ఎస్ ఎస్ ఆర్ ఇంపల్స్ పేరుతో నడుపుతున్న కళాశాల భవనానికి ఇంటర్ బోర్డు అనుమతి లేనట్లు తెలిసింది.ప్రజ్ఞా రెడ్డి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలలో భాగంగా నిజాంపేట్ రాజీవ్ గృహ కల్పకు

## బస్సు సౌకర్యం కల్పించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**నిజాంపేట్, డిసెంబర్,2(మనవార్త ప్రతినిధి రాజు)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహ కల్ప గత 10సం ఎఎ బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతు గత ప్రభుత్వంలో ఎంతోమంది నాయకులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకొనే దఖలు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి వారి బాధలను విన్నపించుకోగా కూకట్ పల్లి డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కలిపించారు . ఈ సందర్భంలో కాలనీ వాసులు కోలన్ హనుమంత రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ హయంలో నిర్మించిన రాజీవ్ గృహ కల్ప కాలనీ కి మల్లి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన సంబరాలలో బస్సు సౌకర్యం కలిగినందుకు ఆనందం వ్యక్తం చేసారు. అదేవిధంగా ప్రభుత్వ చౌక దారుల దుకాణ సందర్శించి గడిచిన మొదటి సంఎఎ లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు అంజద్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి , రాంచందర్ నాయక్, రవి, మర్తమ్మ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై అక్రమ కేసు నమోదుపై విధుల బహిష్కరణ



**–బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం....**

**వేములవాడ డిసెంబర్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**


వేములవాడ కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న నక్క దివాకర్ పై రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పెల్లి పోలీస్ స్టేషన్లో అక్రమ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం వేములవాడ కోర్టు విధులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో న్యాయవాదులపై అక్రమ కేసుల నమోదు పరిపాటిగా మారిపోయిందని, కేసు నమోదు చేసే క్రమంలో విచారణ చేయాల్సిన పోలీసు అధికారులు విచారణ చేయకుండా ప్రాక్టీస్ న్యాయవాదిపై అక్రమ కేసు నమోదు చేయడం దారుణమని, వెంటనే అక్రమ కేసును తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల్ గౌడ్ తదితరులున్నారు.

## పలు సూచనలు చేసిన ఎస్ఐ రాజశేఖర్



**జహీరాబాద్, డిసెంబర్ 2 (మన వార్తా):** కొత్తగా విధుల్లో చేరిన పోలీసు సిబ్బందికి ఎస్ఐ చల్లా రాజశేఖర్ పలు సూచనలు చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం హద్నూర్ పోలీస్ స్టేషన్ లో 14 మంది పోలీసు కానిస్టేబుల్ లు కొత్తగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చల్లా రాజశేఖర్ పోలీసులకు పలు సూచనలు చేస్తూ, విధి నిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వహించాలని సూచించారు. 10 మంది పురుష పోలీసులు, 4 గురు మహిళ పోలీసులు కొత్తగా విధుల్లో చేరినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రైవేట్ చిట్టీల పేరుతో ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు




**– ప్రశ్నిస్తే ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూన్న వైనం**

**–బాధితులు లబోదిబోమంటున్న పట్టించుకోని అధికార గణం**

**జమ్మికుంట, డిసెంబర్ 02( మన వార్త ప్రతినిధి):** చేసేది పవిత్రమైన ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తి కానీ సదరు ఉపాధ్యాయునిది వేరే కోణం, పిల్లలకు విద్యాబుద్దులు నేర్పిస్తూ అంతను మాత్రం వక్రమార్గంలో నడుస్తూ ప్రజలను నయవంచనకు గురి చేస్తూ ఆర్థికంగా చితికిపోయేట ట్లుగా చేయడం ఆయన ప్రవృత్తి .వివరాల్లోకి వెళితే జమ్మికుంట,ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ స్థానిక ప్రజల్లో నమ్మకం ఏర్పరచుకొని, ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ చిట్టీలు నిర్వహిస్తూ అందిన కాడికి దండుకుంటూ ప్రజలను నిలువునా దోచుకుంటూ రాక్షసానందం పొందుతున్నాడు ఓ ఉపాధ్యాయుడు.అతనికి ఇచ్చిన డబ్బులు,చిట్టి ఎత్తుకున్న డబ్బులు అడిగితే,తన చేతిలో మోసపోయిన బాధితులను బెదిరింపులకు గురించేస్తూ మీ డబ్బులు మీకు ముట్టాయి ఇకపై నన్ను అడిగితే మీరు అధోగతి పాలవుతారని బెదిరింపులకు గురి చేస్తూ రాక్షసానందం పొందుతున్న వైనం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది .ఇంత జరిగినా అధికార గణం చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి .బాధితులు పలుమార్లు సదరు ఉపాధ్యాయునిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . ఈ ప్రభుత్వ మాస్టారు ఇప్పటి వరకు కోట్లలో రూపాయల వరకు ప్రజల నుండి దండుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని లేనియెడల తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సదరు ఉపాధ్యాయునిపై శాఖా పరమైన చర్యలు తీసుకునే విధంగా నిరసన తెలుపాల్సి ఉంటుందని బాధితులు మీడియాతో తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు .

# పట్టుబడ్డ దొంగలు....



**కమలాపూర్ డిసెంబర్ 02 (మనవార్తప్రతినిధి కళ్యాణ్ )**
కమలాపూర్ మండల కేంద్రంలోని శనిగరం గ్రామానికి చెందిన చెరిపల్లి రాజేందర్ అనే వ్యక్తికి సబందించిన 80 వేలు విలువ చేసే బర్రెను గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయం లో దొంగలించారాని కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు పిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా ఆ బర్రెను దొంగలించిన వ్యక్తులు పరకాల పట్టణానికి చెందిన మహమ్మద్ అనీఫ్ మరియు గడ్డం ప్రణయ్ కాంత్ లను పట్టుకొని హనుమకొండ లోని నాలుగవ అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జడ్జిగారు రిమాండికి పంపించడమైనది అని కమలాపూర్ సీఐ ఈ.హరికృష్ణ తెలిపారు.

# దుబ్బమల్లన ను దర్శించుకున్న ప్రణవ్..



**జమ్మికుంట, డిసెంబర్ 02( మన వార్త):**
దుబ్బమల్లన్న స్వామి జాతర ప్రారంభ కార్యక్రమానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ హాజరయ్యారు.అత్యంత మహిమ కలిగిన కోరిన కోర్కెలు తీర్చే,మినీ కొమరవెల్లిగా పేరుగాంచిన దుబ్బ మల్లన్న ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో గల దుబ్బ మల్లన్న ఆలయంలో జరిగే పెద్దపట్నం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు,నాయకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని త్వరలోనే ఆలయ కమిటీలు నియమించి దేవాలయల అభివృద్ధికి మరింత తోడ్పాటును అందిస్తామని అన్నారు.ఇటీవల వేములవాడకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నిధులే ఇందుకు నిదర్శనమని అన్నారు.కాగా అని ఆలయంలో వేసిన పెద్దపట్నం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంబర్తి గ్రామంలో ఇల్లు దగ్ధం



**హసన్ పర్తి డిసెంబర్ 2 (మనవార్త ప్రతినిధి, కొడెపాక(శ్రీకాంత్):** హసన్పర్తి మండలం, పెంబర్తి గ్రామానికి చెందిన సూర గంగాధర్ కుటుంబానికి చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనలో ఇంట్లో డబ్బులతో సహా ఇంటి సామాగ్రి పూర్తిగా కాలి బూడిద కావడం జరిగింది ఇట్టి సంఘటనను తెలుసుకున్న ప్రభుత్వ అధికారులు, నాయకులు సందర్శించి సంఘటనకు దారి తీసిన వివరాలను తెలుసుకొని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగువిధంగా ఆదుకుంటామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక హసన్పర్తి ఎస్సై మిన్నలపురం సిద్దయ్య, ఆర్ఐ ఎండి పజీల్, నాయకులు, చాతల్ల వేణుగోపాల్, తాళ్ల పెల్లి, కుమారస్వామి, జోరిక పూల, కార్యదర్శి, హేమలత, కారోబార్ సదానందం తదితరులు ఉన్నారు.

# వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ



**జహీరాబాద్, డిసెంబర్ 2 (మన వార్తా):** జహీరాబాద్ ఆర్డీఓ రాంరెడ్డి ఎస్టీ బాలుర వసతి గృహాన్ని అస్మికంగా తనిఖీ చేశారు. వసతి వసతి గృహ పరిసరాలను, వంట గదిని, సామాగ్రి గదిని, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న భోజన సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న అన్నం, పప్పు, కూరగాయలు నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల గదులను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యం గురించి మాట్లాడుతూ వైద్య పరీక్షలు నెలవారీగా జరుగుతున్నాయా అని అడిగారు. వసతి గృహ వంట సిబ్బందితో మాట్లాడి పిల్లలకు వండే ఆహారాన్ని పూర్తి పరిశుభ్ర వాతావరణంలో వండి, వేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు.

# దుబ్బ మల్లిఖార్జున స్వామి జాతరలో ఎమ్మెల్యే..



**జమ్మికుంట, డిసెంబర్ 02( మన వార్త):**
హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దుబ్బ మల్లిఖార్జున స్వామి జాతరలో పాల్గొన్నారు.జమ్మికుంట పట్టణం ధర్మారం (జమ్మికుంట)లో ప్రారంభమైన దుబ్బ మల్లిఖార్జున స్వామి జాతరలో హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్యేక పూజలు చేశారు.అర్చకులు మంత్రోచనల తో పూర్ణ కుంభ ఆహ్వానం పలికారు.జాతరలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణమోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ఎమ్మెల్యే పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.జాతర ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, సత్యనారాయణ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు దేశానికి ఆదర్శం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

## మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్



**డిసెంబర్ 2. మన వార్త ప్రతినిధి.**
దళిత బంధు పథకం దేశానికి ఆదర్శమని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గ్రామానికి చెందిన ఎక్వేరి శివ దళిత బంధు ద్వారా వచ్చిన 10 లక్షల ఆర్థిక సహాయంతో సిరి టెంట్ హౌస్, సిరి చికెన్ సెంటర్ పేరిట వ్యాపారం ప్రారంభించడం జరిగింది. ఈ వ్యాపారాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశానికి ఆదర్శంగా నిలబడిందని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పేరుతో అడ్డదారులు అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేని రేవంత్ సర్కార్ అబద్దాలతో పూట గడిపేస్తుందని తెలిపారు. పాలన చేతకాని రేవంత్ రెడ్డి నోరు విప్పితే కేసీఆర్ జపం చేస్తున్నాడని మండిపడ్డారు. ఇప్పటికైనా కేసీఆర్ జపం మానుకొని పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని రేవంత్ సర్కార్ ఏ ఒక్క వర్గాన్ని కూడా న్యాయం చేసేలా కనపడతలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి మాజీ సర్పంచ్ సులోచన సాయిలు హరిచంద్ నాయక్ శంకర్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ గణేష్ శ్రీనివాస్ గౌడ్ సత్యనారాయణ మహేందర్ గౌడ్ చందు చెన్నయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నమనేని వికాస్ రావు పై అభిమానం చాటుకున్న ఓ మధ్యతరగతి కుటుంబం వికలాంగుడు ఓదెల నరేష్



**వేములవాడ డిసెంబర్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వికలాంగుడు ఓదెల నరేష్ వికాస్ రావు ప్రతి సంవత్సరం పుట్టినరోజు సందర్భంగా తన మీద ఉన్న ప్రేమాభిమానంతో అన్న లాగా భావించి తన అభిమానంతో సోమవారం రోజున అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.వికలాంగుడు ఓదెల నరేష్ గత పది సంవత్సరాల నుండి వేములవాడలో ఒక అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు గత 30 సంవత్సరాల నుండి వికలాంగుడు ఓదెల నరేష్ కు ఇల్లు కూడా లేదు వికలాంగుడు నరేష్ డిగ్రీ ఐటిఐ వరకు చదువుకున్నాను ఇంతవరకు ఎటువంటి ఉద్యోగం లేదు ఈరోజు వికాస్ రావు పుట్టినరోజు సందర్భంగా అనుక్షణం ఆలోచించకుండా తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు .వికాస్ రావు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని రానున్న రోజుల్లో మంచి పదవిలో ఉండాలని వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు ఓదెల నరేష్.

# గురుకులాల విద్యార్థుల సమస్యలపై పోరాడుతాం...



**-బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్..**
**జమ్మికుంట, డిసెంబర్ 02( మన వార్త):**
బిఆర్ఎస్వి పోరుబాట కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్వి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్, ఆధ్వర్యంలో సోమవారం ఇందిరానగర్ మైనార్టీ బాలికల పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను వారి యొక్క సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.మెరుగైన పోషక విలువలు గల ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని బాలికలను అడిగారు. పిల్లలకు ఇవ్వాల్సిన నాణ్యమైన ఆహారం నీటి వసతులను, టాయిలెట్ల శుభ్రతపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యయులను అధ్యాపక బృందానికి సూచించారు.ఏదైనా సమస్యలు ఎదురైతే హెల్ప్ లైన్ నెంబర్ 8522044336 గల ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. అనంతరం కొమ్ము నరేష్ మాట్లాడుతూ,గురుకులాల పోరుబాటపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండలాల లోని అన్ని గురుకుల పాఠశాలలను సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటామని, కెసిఆర్, కేటీఆర్, ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురుకులాల పోరుబాటపై కమిటీ వేసిందని, రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్, నియోజకవర్గ శాసనసభ సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, ఆదేశాల మేరకు గురుకులాలను సందర్శించి, విద్యార్థుల సమస్యపై పోరాడుతామని అన్నారు,ఈ కార్యక్రమంలో కొమ్ము నరేష్ తో పాటు విద్యార్థి నాయకులు నల్లగాషా హరీష్, పాతకాల అజయ్, ఎండి రెహమాన్, రేణిగుంట్ల ప్రవీణ్, అఖిల్ మరియు ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ పొనగంటి శ్రీలత, శిరీష, వార్డు అధ్యక్షులు ఎండి సలీం, పానికారి రమేష్,వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# వివోఎ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి





**హసన్ పర్తి డిసెంబర్ 2 (మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** వివోఎ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని వివోఎ యూనియన్ రాష్ట్ర కోశాధికారి పట్టూరి తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండ జిల్లా పబ్లిక్ గార్డెన్ లో జరిగిన యూనియన్ సమావేశంలో తిరుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అందరి వివోఎ లకు డ్రెస్ కోడ్ ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వివో కు సంబంధించిన ట్యాబులు ప్రభుత్వం కొని ఇవ్వాలని కోరారు.అతి త్వరలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అతి త్వరలో వివోఎ లకు తీపి కబురు నూతన సంవత్సరములో చెప్పనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొక్క బిక్షపతి,ప్రధాన కార్యదర్శి విజయ, కోశాధికారి ప్రేమలత, హసన్ పర్తి మండల అధ్యక్షులు కవిత, ప్రధాన కార్యదర్శి సునీత, అయినవోలు మండల అధ్యక్షులు పూలక్క,పరకాల మండల అధ్యక్షులు సాంబయ్య,నడిగూడ మండల అధ్యక్షులు ధనక్క, ఆత్మకూరు మండల అధ్యక్షులు రాధ,శాయంపేట ప్రధాన కార్యదర్శి సుహాసిని,దామెర మండల అధ్యక్షులు హైమ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన మదర్ థెరిస్సా విద్యార్థులు




**లక్షెట్టిపేట,డిసెంబర్ 2 (మనవార్త రిపోర్టర్ మధు చారి)**
ఎన్ ఐ ఫ్ మరియు జిల్లా పాఠశాల విద్యాశాఖ మంచిర్యాల వారు రెండు రోజులు 30 , 1 వ తేదీ లో మంచిర్యాలలో నిర్వహించిన ఇన్స్పైర్ మార్క్ 2023- 24 గాను దండేపెల్లి మండలం కన్నెపెల్లి మదర్ థెరిస్సా హై స్కూల్ విద్యార్థి అయిన జింజిపెల్లి అనుదీప్ రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వటం జరిగింది. అలాగే రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు గాను మరొక విద్యార్థి అయిన ఆకారపు సుశ్విక్ సాయి వేస్ట్ మేనేజ్మెంట్ థీమ్ కు గాను రెండవ బహుమతి పొందాడు. దీనికి గైడ్ టీచర్లుగా రాచర్ల సునితవాణి మరియు అక్కల దేవేంద్ర వ్యవహరించారు. ఈ విషయం లో పాఠశాల యాజమాన్యం ఫాదర్ అనూప్ జార్జ్ , ఫాదర్ షైన్ మరియు ఫాదర్ ఎవరో లింటో ఎంతో సహకరించారు మరియు సంతోషం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

# మాజి ఎంపిపి యేబూసీ రామస్వామి మృతి



**-ఆయన సేవలు చిరస్మరణీయం...**
**జమ్మికుంట, డిసెంబర్ 02( మన వార్త):** మాజి ఎంపిపి, విద్యోదయ విద్యాసంస్థలు చైర్మెన్ యేబూసి రామస్వామి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం కు చెందిన యేబూసి రామస్వామి గ్రామపంచాయతీ గా జమ్మికుంట వున్న సమయంలో టిడిపి పార్టీ హయాంలో ఎంపీటీసీ గా, ఎంపిపి గా వివిధ పదవులలో రామస్వామి ప్రజలకు ఎనలేని సేవలు అందించారు.విద్యోదయా విద్యాసంస్థలు ఏర్పరచి జమ్మికుంట మండలం తోపాటు,వివిధ ప్రాంతాల విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించారు. విద్యోదయ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా,ఇంజనిర్లు గా, లాయర్లు గా పలు ఉన్నంత మైన హోదాలో వున్నారు.ఆయన మంచితనం, ఆప్యాయత, సేవలు చిరస్మరణీయం.ఆయన మరణం తీరని లోటు.గత కొంతకాలంగా అనారోగ్య కారణంగా రాజకీయాలకు దూరంగా ఉంటూ, విద్య సంస్థలను నడిపిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యానుందిస్తున్నారు.సోమవారం స్వల్ప అస్వస్థతకు గురికగా వెంటనే హన్మకొండలోని ఆసుపత్రికి తరలించారు. వైద్య సేవలు అందిస్తుండగానే మృతి చెందారు.ఆయన మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.